తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 234 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 1 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# ఎగ్జిట్ పోల్స్.. కాంగ్రెస్‌కే పట్టం

రాష్ట్రంలో కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలుచుకోనున్నట్లు వెల్లడి
బీఆర్ఎస్ రెండో స్థానానికి, బీజేపీ మూడో స్థానానికి పరిమితం






**చాణక్య స్ట్రాటజీస్**

| | |
|---|---|
| బీఆర్ఎస్ | 22-31 |
| కాంగ్రెస్ | 67-78 |
| బీజేపీ | 6-9 |
| ఇతరులు | 6-7 |

**న్యూస్ 18 ఎగ్జిట్ పోల్స్**

| | |
|---|---|
| బీఆర్ఎస్ | 58 |
| కాంగ్రెస్ | 56 |
| బీజేపీ | 10 |

**పీపుల్స్ పల్స్**

| | |
|---|---|
| బీఆర్ఎస్ | 35-46 |
| కాంగ్రెస్ | 62-72 |
| బీజేపీ | 3-8 |
| ఎంఐఎం | 6-7 |
| ఇతరులు | 1-2 |

**పోల్‌స్ట్రాట్**

| | |
|---|---|
| బీఆర్ఎస్ | 48-58 |
| కాంగ్రెస్ | 49-59 |
| బీజేపీ | 5-10 |
| ఎంఐఎం | 6-8 |

**ఆరా ప్రీ పోల్ సర్వే**

| | |
|---|---|
| బీఆర్ఎస్ | 41-49 |
| కాంగ్రెస్ | 58-67 |
| బీజేపీ | 5-7 |
| ఇతరులు | 7-9 |

**ప్రపంచ మానవ హక్కుల సంఘం**

| | |
|---|---|
| బీఆర్ఎస్ | 50-52 |
| కాంగ్రెస్ | 62-65 |
| బీజేపీ | 2-3 |
| ఎంఐఎం | 3-4 |
| ఇతరులు | 0-1 |

**ఆపరేషన్ చాణక్య**

| | |
|---|---|
| బీఆర్ఎస్ | 35-41 |
| కాంగ్రెస్ | 57-62 |
| బీజేపీ | 6-7 |
| ఎంఐఎం | 0-7 |
| బీఎస్పీ | 0-1 |
| సీపీఐ | 0-1 |

**జన్ కీ బాత్**

| | |
|---|---|
| బీఆర్ఎస్ | 46-56 |
| కాంగ్రెస్ | 58-64 |
| బీజేపీ | 4-9 |
| ఇతరులు | 5-7 |

**టుడేస్ చాణక్య**

కాంగ్రెస్: 71 ( 9 సీట్లు ప్లస్ లేదా మైనస్)
బీఆర్ఎస్: 33 (9 సీట్లు ప్లస్ లేదా మైనస్)
బీజేపీ : 7 (5 సీట్లు ప్లస్ లేదా మైనస్)
ఇతరులు: 8 ( 3 సీట్లు ప్లస్ లేదా మైనస్).

2 లో..

# ముగిసిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

అక్కడక్కడ నెలకొన్న స్వల్ప ఉద్రిక్తత
పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
ఈవీఎంల మొరాయింపుపై సీఈఓ కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ



.. వివరాలు 2లో



## కవిత, రేవంత్‌లపై ఈసీకి ఫిర్యాదులు

డీఈవో రిపోర్ట్ ఆధారంగా కేసులు పెడతాం : వికాస్ రాజ్

2 లో..



## పోలింగ్ స్టేషన్లోనే ఎర్రబెల్లిని నిలదీసిన ఓటర్లు

పోలింగ్ బూత్ నుంచి బయటకు వెళ్లిన ఎర్రబెల్లి దయాకర్


.. వివరాలు 2లో



## ఎగ్జిట్ పోల్స్‌లో బర్రెలక్క పోటీ ఇవ్వనున్నట్లు వెల్లడి

రాష్ట్ర వ్యాప్తంగా 63.94 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం

2 లో..




2లో..

## కాంగ్రెస్ పార్టీని నడపగలిగే సరైన నేత మల్లికార్జున ఖర్గే

ప్రకటించిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ

## పోలింగ్ కేంద్రం వద్ద బీఎస్పీ కార్యకర్తపై దాడి

ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ఖండించిన డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

Dr.RS Praveen Kumar
@RSPraveenSwaero

#BRS గూండాలు ఎన్నికల్లో #BSP ని నేరుగా ఎదుర్కోలేక పార్టీ కార్యకర్త ఇందూరి రవిపై దాడికి పాల్పడటం కోనేరు కోనప్ప ఓటమి భయానికి నిదర్శనం.

కాగజ్ నగర్ మండలం పాత సర్సాల పోలింగ్ కేంద్రం వద్ద వీరంగం సృష్టించి,దాడి చేసి ఓటర్లను భయబ్రాంతులకు గురిచేసిన #BRS నాయకులను ఇంకా పోలీసులు అరెస్టు చేయకపోవడం దురదృష్టకరం.




2లో..



## నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద ఇరు రాష్ట్రాల మధ్య ఘర్షణ

నీటి పంపకం కోసం ముళ్ల కంచె కాంట్రవర్సీపై స్పందించిన సీఈవో

నాగార్జున సాగర్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వేళ నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద ఇరు రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. అర్ధరాత్రి

మిగతా 2 లో



## అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిపై కేసు నమోదు

గులాబీ కండువాతో ఓటు వేసిన ఇంద్రకరణ్‌రెడ్డి

2 లో..

# ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్‌కే పట్టం

తెలంగాణ బ్యూరో, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో నవంబర్-30న పోలింగ్ ముగిసింది. పోలింగ్ ముగియగానే ఏ పార్టీ అధికారంలోకి రాబోతోంది, ప్రజలు ఎవరికి పట్టం కట్టబోతున్నారని ప్రముఖ సర్వే సంస్థలు కొన్ని మీడియా ద్వారా, మరికొన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాయి. ముఖ్యంగా తెలంగాణ విషయానికొస్తే రాష్ట్రంలో మె-ొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్ కు ఎక్కువ సీట్లు వస్తున్నట్లు ఎగ్జిట్ పోల్ సర్వేలు తేల్చేశాయి.
మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ కే పట్టం కట్టాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలుచుకుంటుందని వెల్లడించాయి (ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు అంచనా మాత్రమే). కొన్ని సర్వేలు కాంగ్రెస్ సింగిల్ గానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపాయి. ఇక అధికార బీఆర్ఎస్ రెండో స్థానానికి, బీజేపీ మూడో స్థానానికి పరిమితం అవుతుందని తెలిపాయి. వివిధ సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ పరిశీలిస్తే ఇలా ఉన్నాయి.





## కాంగ్రెస్ పార్టీని నడపగలిగే సరైన నేత మల్లికార్జున ఖర్గే

తెలంగాణ బ్యూరో, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): రానున్న చరిత్రాత్మక సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని నడపగలిగే సరైన నేత మల్లికార్జున ఖర్గే అని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమికి ఆయన నాయకత్వం వహించి బలోపేతం చేసి విజయం దిశగా నడిపించాలని భాగస్వామ్య పార్టీల నేతలు కొందరు అభిప్రాయపడ్డారు. ఖర్గే 50ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై మల్లికార్జున ఖర్గే - పొలిటికల్ ఎంగేజ్‌మెంట్ విత్ కంపాషన్, జస్టిస్ అండ్ ఇంక్లూజివ్ డెవలప్‌మెంట్ అనే పుస్తకాన్ని బుధవారం దిల్లీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడారు. బలమైన సంస్థాగత నాయకుడిగా మా అందరి విశ్వాసం చూరగొన్న నేతగా కీలక పోరాటం చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి ఖర్గే సరైన నేతగా నిలుస్తున్నారు. ఆయనకు నాతోపాటు కాంగ్రెస్ పార్టీ అంతా అండగా నిలుస్తోంది' అని సోనియా గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని, 2024లోనే కాదు, భవిష్యత్తులోనూ కలిసి పనిచేద్దామని, ఎన్నికల్లో విజయం సాధిద్దామని డీఎంకే నేత టీఆర్ బాలు పేర్కొన్నారు. ఇండియా కూటమిలోని పార్టీలను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఖర్గే భుజస్కంధాలపై ఉందని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అభిప్రాయపడ్డారు. ఆర్జేడీ నేత మనోజ్ ఝా, కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ తదితరులు మాట్లాడారు.

## పోలింగ్ కేంద్రం వద్ద బీఎస్పీ కార్యకర్తపై దాడి

కాగజ్ నగర్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): సిర్పూర్ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న బీఎస్పీ కార్యకర్తలపై బీఆర్ఎస్ గుండాలు దాడి చేశారని ఆరోపిస్తూ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. కాగజ్ నగర్ మండలం పాత సర్సాలపోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనుచరులు బీఎస్పీ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. బీఆర్ఎస్ గూండాలు పోలింగ్ కేంద్రాల బయట వీరంగం సృష్టించి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసిన ఘటనపై ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు.

### ఎక్స్ (ట్విట్టర్) పూర్తి సారాంశం

బీఆర్ఎస్ గూండాలు ఎన్నికల్లో బీఎస్పిని నేరుగాఎదుర్కోలేక పార్టీ కార్యకర్త ఇందూరి రవిపై దాడికి పాల్పడటం కోనేరు కోనప్ప ఓటమి భయానికి నిదర్శనం. కాగజ్ నగర్ మండలం పాత సర్సాల పోలింగ్ కేంద్రం వద్ద వీరంగం సృష్టించి,దాడి చేసి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసిన బీఆర్ఎస్ నాయకులను ఇంకా పోలీసులు అరెస్టు చేయకపోవడం దురదృష్టకరం. నా 26 ఏళ్ల పోలీస్ సర్వీస్ లో ఇంత బలహీనమైన పోలీసింగ్ చూడలేదు. పోలీసులు అధికార బీఆర్ఎస్ పార్టీ నేతల అడుగులకు మడుగులొత్తుతూ ఏకపక్షంగా వ్యవహరిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద బీఎస్పి కార్యకర్తలను బెదిరిస్తున్నారు. డిసెంబర్ 3 తర్వాత మీరు (కోనప్ప, కొందరు పోలీసులు) కలిసి ఆడుతున్న అరాచక ఆటలు ఇక సిర్పూర్ గడ్డపై సాగవు. ఖబడ్దార్!

## ముగిసిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. 5 గంటలలోపు క్యూలో నిలబడి ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. గురువారం (నవంబరు 30) రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలకు మొదలైన ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకూ సాగింది. సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 13 నియోజకవర్గాల్లో మాత్రం పోలింగ్ ను గంట ముందు సాయంత్రం 4 గంటలకే ముగించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఎన్నికల సంఘం గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. కేవలం 13 ప్రాంతాల వారికి మాత్రం సాయంత్రం 4 గంటల వరకే ఓటు వేసే అవకాశం ఉంటుంది. సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఆ ప్రకారం ఈ ప్రాంతాల్లో మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. 4 గంటలలోపు క్యూలో ఉన్నవారిని ఓటు వేయడానికి అధికారులు అనుమతిస్తున్నారు.

పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు

కొన్ని చోట్ల 12 గంటల తరువాత ఓటర్లు బయటకు వచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. అక్కడక్కడ స్వల్ప ఉద్రిక్తతలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా సాగుతోంది. పలుచోట్ల ఈవీఎంలు మొరాయిస్తున్నాయి. దీంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల ఓటు వేయడానికి కనీసం 10 సెకన్ల సమయం పడుతోందని ఓటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా ఎన్నికల అధికారులకు, స్టేట్ ఎన్నికల కమిషన్కు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ విషయంపై డీఈవోలతో



సీఈవో వికాస్రాజ్ కోఆర్డీనేట్ అయ్యారు. రాష్ట్రంలో పలు చోట్ల ఈవీఎంల మొరాయింపుపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. సమస్యలను ప్రస్తావిస్తూ సీఈవో వికాస్రాజ్కు లేఖ రాసింది. ఈవీఎంలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరింది. లేని పక్షంలో పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సమయాన్ని పెంచాలని కాంగ్రెస్ పార్టీ నేతలు సీఈవోను కోరారు.



## పోలింగ్ స్టేషన్లోనే ఎర్రబెల్లిని నిలదీసిన ఓటర్లు

వరంగల్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): మొన్నటివరకూ ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు, మంత్రులకు పలుచోట్ల ప్రజల నుంచి నిరసన వ్యక్తం కావడం తెలిసిందే. తాజాగా పోలింగ్ రోజున సైతం బీఆర్ఎస్ కీలక నేతలకు నిరసన సెగ తగిలింది. మంత్రి దయాకర్ రావుకు ఓ పోలింగ్ బూత్ లో చేదు అనుభవం ఎదురైంది. ఓటర్లు ప్రశ్నించడంతో ఏం చేయాలో పాలుపోక నిమిషాల వ్యవధిలో పోలింగ్ కేంద్రాన్ని వీడారు మంత్రి ఎర్రబెల్లి. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పాలకుర్తి నియోజకవర్గం హరిపురాల గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు చేదు అనుభవం ఎదురైంది. హరిపురాల గ్రామంలో ఓ పోలింగ్ బూత్ కు వెళ్లిన దయాకర్ రావును అక్కడ ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు అడ్డుకున్నారు. ఇన్ని రోజులు మీకు మేం కనిపించలేదా అని ప్రశ్నించారు. వారి మాటల్ని పట్టించుకోకుండా దయాకర్ రావు పోలింగ్ స్టేషన్లో తిరిగే ప్రయత్నం చేసినా ఓటర్లు గట్టిగా నిలదీయడం, ప్రశ్నిస్తుండటంతో పోలింగ్ ఎర్రబెల్లి దయాకర్ రావు అక్కడి నుండి వెళ్లిపోయారు. అధికారం ఇస్తే దొరికినంత దోచుకున్నారంటూ కొందరు ఓటర్లు మంత్రి ఎర్రబెల్లిపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో ఆయన అక్కడి నుంచి మరో పోలింగ్ కేంద్రానికి తన వాహనంలో వెళ్లిపోయారు. కాగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఉదయం ఓటు హక్కు వినియోగించుకున్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ లో బూత్ నెం 265లో ఓటు వేశారు. ప్రజలు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనదని, అందరూ బాధ్యతగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం 1 గంటల వరకు 36.68 శాతం పోలింగ్ శాతం నమోదైంది. అత్యధికంగా మెదక్ 50.80 శాతం ఓటింగ్ నమోదు కాగా, మరోసారి అత్యల్పంగా హైదరాబాద్ లో 20.79 శాతం పోలింగ్ జరిగింది.

## సిర్పూర్ లో యధేచ్ఛగా రిగ్గింగ్..?

### ఏజెంట్లను మారనాయుధాలతో బెదిరించిన ఆరోపణలు

### పోలింగ్ బూత్ నెంబర్-90 లో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్



కాగజ్ నగర్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అనుచరులు యధేచ్ఛగా రిగ్గింగ్ కు పాల్పడ్డారని బీఎస్పి, బీజేపి ప్రతినిధులు గురువారం ఆరోపించారు. ఈ స్థానం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు బీఎస్పీ పోలింగ్ ఏజెంట్లను భయభ్రాంతులకు గురిచేసి, పోలీసుల అండతో పోలింగ్ బూత్ నెంలు.55,56,75,90 లను తమ ఆధీనంలోకి తీసుకొని ఈవీఎంలలో యధేచ్ఛగా రిగ్గింగ్ కు పాల్పడ్డారని ఆరోపిస్తూ అధికారం అండతో బీఆర్ఎస్ పార్టీ నేతలు యేధేచ్ఛగా రిగ్గింగ్ కు పాల్పడినందున రీపోలింగ్ నిర్వహించాలని బీఎస్పీ, బీజేపి నేతలు పోలింగ్ బూత్ ముందు భారీ ఎత్తున ధర్నాకు దిగారు.

## కవిత, రేవంత్‌లపై ఈసీకి ఫిర్యాదులు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, రేవంత్ రెడ్డిలపై కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులు అందాయని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ఎన్నికల కోడ్ను ఉల్లంఘించారని కాంగ్రెస్ పార్టీ ముందుగా ఫిర్యాదు చేసింది. బంజారాహిల్స్లోని డీఏవీ స్కూల్ పోలింగ్ స్టేషన్లో కవిత ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఆ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ భారాసకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇది ఎన్నికల ప్రచారం చేయడమేనని ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసింది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్రాజ్ దృష్టికి తీసుకెళ్లి నిబంధనల ప్రకారం కవితపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. మరో వైపు రేవంత్ రెడ్డిపైనా బీఆర్ఎస్ లీగల్ టీం ఈసీకి ఫిర్యాదు చేసింది. కొడంగల్ లో ఓటు వేసిన తర్వాత రేవంత్ రెడ్డి ఓటర్లను ప్రలోభ పెట్టేలా మట్లాడారన్నారు. ఈ అంశంపైనా డీఈవో రిపోర్టు కోసం చూస్తున్నామని రిపోర్టులను బట్టి ఎఫ్ఐఆర్ను నమోదు చేస్తామన్నారు.

## ఎగ్జిట్ పోల్స్‌లో బర్రెలక్క పోటీ ఇవ్వనున్నట్లు వెల్లడి

కొల్లాపూర్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వైరల్ గా మారిన బర్రెలక్క(శిరీష) కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన విషయం తెలిసిందే. గురువారం రాష్ట్ర శాసన సభ ఎన్నికలు ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా సాయంత్రం 5 గంటల వరకు 63.94 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో సంచలనంగా మారిన బర్రెలక్కకు 15 వేల ఓట్లు రావచ్చని ఆరా మస్తాన్ సర్వే వెల్లడించింది. అయితే కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న జూపల్లి కృష్ణరావు గెలిచే అవకాశముందని పేర్కొంది. ఈ ఫలితాల్లో శిరిష గెలవకపోయిన గట్టి పోటీ ఇస్తోందని ఈ సర్వే వెల్లడించింది. కాగా తాజాగా వచ్చిన ఎగ్జిట్ పోల్స్ బిఆర్ఎస్‌కు 48 సీట్లు, కాంగ్రెస్‌కు 56 సీట్లు, బిజెపికి 10 సీట్లు, ఎంఐఎంకు ఐదు సీట్లు గెలిచే అవకాశం ఉందని న్యూస్-18 వెల్లడించింది.

## అల్లోల ఇంద్రకరణ్రెడ్డిపై కేసు నమోదు



హైదరాబాద్, నవంబర్ 30 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్రెడ్డిపై కేసు నమోదైంది. ఎల్లపెల్లిలో గులాబీ కండువాతో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఆయన ఓటు వేశారు. దీంతో ఎన్నికల అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో నిర్మల్ రూరల్ పోలీస్స్టేషన్లో మంత్రిపై కేసు నమోదైంది. మరోవైపు పటాన్చెరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్గౌడ్ సతీమణి సుధ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించడంపై బీఆర్ఎస్, బీఎస్పీ అభ్యంతరం తెలిపాయి. ముగ్గురు కాంగ్రెస్ నేతలతో కలిసి ఇస్నాపూర్ పోలింగ్ కేంద్రానికి సుధ వెళ్లారు. దీంతో బీఆర్ఎస్, బీఎస్పీ నేతలు ఆమెతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు కలగజేసుకుని వారిని చెదరగొట్టారు. పోలింగ్ కేంద్రం చుట్టూ ఉన్నవారిని కూడా అక్కణ్నుంచి పంపించివేశారు.

## నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద ఇరు రాష్ట్రాల మధ్య ఘర్షణ

మొదటి పేజీ తరువాయి

దాటిన తర్వాత ఏపీ పోలీసులు రంగంలోకి దిగి నాగార్జునసాగర్ డ్యాం వద్ద నీటి పంపకం కోసం ముళ్ల కంచె వేశారు. విషయం తెలుసుకున్న తెలంగాణ పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. తాజాగా ఈ వివాదంపై తెలంగాణ ఎన్నికల అధికారి వికాస్ రాజ్ స్పందించారు. ఆ విషయాన్ని పోలీసులే చూసుకుంటారని స్పష్టం చేశారు. రాజకీయ నేతలు తొందరపడి ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు. నిబంధనలను ఎవరూ అతిక్రమించవద్దని హెచ్చరించారు.